## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.04-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.02-05-2018. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/84 - ది.27-04-2018 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/85 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్స్ నందు 11 యం.జి.డి. ప్లాంట్ నిర్వహణ, బూస్టర్స్ నిర్వహణ , హెడ్ వాటర్ వర్క్స్ నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ మరియు త్రాగు నీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడ లేనందున క్రింది తెలియజేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై ఉన్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్స్ - | - | స్కిల్డ్ లేబరు | - | 10 |
| (11 యం.జి.డి. ప్లాంట్) | - | అన్ స్కిల్డ్ లేబరు | - | 14 |
| | - | **మొత్తము** | - | **24** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంట్ ది.31-03-2018 వ తేదీతో ముగియుచున్నది. ది.01-04-2018 వ తేది నుండి ది.31-03-2019 వ తేది వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 24 మంది కాంట్రాక్టు లేబరు హెడ్ వాటర్ వర్క్స్ నందు 11 యం.జి.డి. ప్లాంట్ మరియు బూస్టర్ పంపులు నిర్వహణ నిమిత్తము సప్లై చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.47,25,000.00 లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2018-19 బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్ సి.ఇ6-110154/2018)

3/86 - గౌ॥ ముఖ్యమంత్రి వర్యుల క్యాంపు ఆఫీసునందు మొక్కల మరియు గ్రీనరీ పనులు నిర్వహణ కొరకు 6 నెం. వర్కర్లను 2 షిఫ్టుల కొరకు మొత్తము 12 నెం.ల వర్కర్లను నియమించుటకుగాను సంవత్సరమునకు రూ.19,51,000/-లు అంచనాలు తయారు చేసినాము. సదరు వర్కర్లకు అనుమతి ది.31.03.2018 తో ముగియనున్నది. ఈ అంచనాలు ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు 12 మంది వర్కర్ల జీతభత్యముల కొరకు తయారు చేయబడినది.

| వరుస సెం. | పని పేరు | అంచనా విలువ |
|---|---|---|
| 1. | గౌ॥ ముఖ్యమంత్రి వర్యుల క్యాంపు ఆఫీసునందు మొక్కల మరియు గ్రీనరీ పనుల నిర్వహణ కొరకు ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు 12 మంది వర్కర్లను నియమించుటకు (కాంట్రాక్ట్ పద్ధతి పై) | రూ. 19.51 లక్షలు |

పై తెలిపిన పనిని చేయుటకు రూ.19.51 లక్షలు జనరల్ నిధుల నుండి పొందుటకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E11-104911/2018)

4/87 - విజయవాడ నగర పాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న మాతా శిశు రక్షణ కేంద్రములు 1. కొత్త పేట, 2. రామ రాజ్య నగర్, 3. రాజీవ్ నగర్ మరియు 4. కృష్ణ లంక నాలుగు మెటర్నిటి సెంటర్లలో వైద్యసేవలు అందించుటకు గాను ఈ క్రింది తెలిపిన 19 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతి పై ఉత్తర్వుల నందు నియమించుట జరిగినది. మరియు వీరిని ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము అనుమతితో కొనసాగించుట జరుగుచున్నది. (SCR NO.69/2017) తేది.29-04-2017.

| **క్రమ సంఖ్య** | **హోదా** | **మొత్తము పని చేయు సిబ్బంది (గత స్థాయీ సంఘము వారు ఆమోదించిన వారు )** | **ప్రస్తుతము పనిచేయుచున్న సిబ్బంది** | **రిమార్కులు** |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 7 | 5 | |
| 2 | డెంటిస్టులు | 2 | 2 | |
| 3 | స్టాఫ్ నర్సులు | 3 | 3 | |
| 4 | హెల్త్ అసిస్టెంట్లు | 2 | 2 | |
| 5 | ల్యాబ్ టెక్నీషియన్ | 1 | 1 | |
| 6 | థియేటర్ అసిస్టెంట్లు | 1 | Nil (died) | |
| 7 | ఆయాలు | 2 | 1 | 1 No. VACANT |
| 8 | ల్యాబ్ అటెండెంట్లు | 4 | 4 | |
| **మొత్తము** | | **22** | **18** | |

చివరిసారిగా పై 18 మందికి ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు (SCR NO.69/2017) తేది.29-04-2017 స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము కాంట్రాక్ట్ కాలమును పొడిగించడమైనది.

ప్రస్తుతము పనిచేయుచున్న కాంట్రాక్ట్ సిబ్బంది 18 మంది యొక్క అవసరమున్నందున, వారి యొక్క కాంట్రాక్ట్ కాలమును ఒక సంవత్సరము పాటు (ప్రస్తుత ఆర్ధిక సంవత్సరము వరకు) అనగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు పొడిగించుటకు అందుకు సంవత్సరమునకు అగు వ్యయము సుమారు రూ.24,80,000/-లను 2017-18 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన రూ.2,00,00,000/-లు ప్రొవిజను నుండి చెల్లించుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(RC.F1-108726/2016)

5/88 - విజయవాడ నగరములోని ప్రధానమైన రోడ్లు మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24 x 7) అనగా "లిట్టర్ ఫ్రీ జోన్" గా చేయుటకు 56 కిలోమీటర్ల యందు పారిశుద్ధ్య పనులను నిర్వహించుటకు 150 మంది వర్కర్లను 4 నెలల పాటు ఇ-ప్రొక్యూరుమెంటు పద్దతి ద్వారా టెండర్లను పిలుచుటకు మరియు కాంట్రాక్టు పని అంచనా విలువ రూ.81,26,000/-లకు కౌన్సిలు తీర్మానము నెం.194, తేది.15-09-2017 ద్వారా ఆమోదించటమైనది.

ఇ-ప్రొక్యూరుమెంటు పద్దతి ద్వారా టెండర్లను ఆహ్వానించగా, శ్రీమతి వి.చంద్రమ్మ, కాంట్రాక్టరు సదరు టెండరును పొంది letter of acceptance No.Rc.V1-116715/2017, dt.03-11-2017, ది.17-11-2017 నుండి 150 మంది వర్కర్లను 4 నెలల కాలమునకు అనగా ది.15-03-2018 వరకు లిట్టర్ ఫ్రీ పనుల నిర్వహణకు సప్లయి చేసినారు.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.6, తేది. 02-04-2018 ద్వారా శ్రీమతి వి. చంద్రమ్మ కాంట్రాక్టరునకు, ఒక వర్కరునకు ఒక నెలకు గాను రూ.11,000/-లు చెల్లింపు చొప్పున కాంట్రాక్టు పనిని ది.16-03-2018 నుండి 15 రోజులు పొడిగించుటకు గాను ఆమోదించినారు.

లిట్టర్ ఫ్రీ జోనుకు సంబంధించి చీఫ్ ఇంజనీర్ గారు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లను పిలుచుటకు తగిన చర్యలు చేపట్టబడినవి కానీ సదరు ప్రక్రియ పూర్తికాని కారణముగా అదే రేటు మరియు పాత అగ్రిమెంట్ కండిషన్ ల ప్రకారముగా శ్రీమతి వి.చంద్రమ్మ కంట్రాక్టర్ నకు మరియొక నెల రోజుల కాలమునకు కాంట్రాక్టు పనిని అనగా ది. 01-04-2018 నుండి ది.30-04-2018 వరకు పొడిగించుటకు గాను మరియు అందులకు అగు వ్యయము రూ.19,45,500/-లు కాంట్రాక్టరునకు చెల్లించుటకుగాను అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.F2-116715/2017)

6/89 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.23-04-2018 నుండి ది.29-04-2018వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జత పరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘు సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు.
,, నోటీసు బోర్డునకు.

**ది.04-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

7/90 – శ్రీమతి యస్.రమణమ్మ, W/o. (లేటు) యస్. సత్యనారాయణ పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.3558 నకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, కృష్ణా, మచిలీపట్నం వారి లేఖ నెం. Lr.S.A.No. MC/004806/P2/2017-18, dt.30-01-2018, నందు ఈ దిగువన తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పారితోషికము రూ.1,62,889/-లు మూడు సమాన భాగములుగా,
   (భార్య శ్రీమతి యస్.రమణమ్మ, కుమారులు శ్రీ యస్.బాల కృష్ణ మరియు యస్.సింహాచలం)
2) కుటుంబ పింఛను నెలకు రూ. 12,920/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది: 26-05-2024 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.27-05-2024 నుండి నెలకు రూ.7,752/-లు చొప్పున ఒక్కొంటికి (అక్షరాల ఏడు వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన బృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50/5/7/8/9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి యస్.రమణమ్మ, భర్త. (లేటు) శ్రీ యస్.సత్యనారాయణ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ సి. F12-135627/2017)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:

శ్రీ జి.చంద్రయ్య,

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ,

విజయవాడ.

టు:

గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్మన్

మరియు మేయరు గారికి

మరియు స్థాయీ సంఘ సభ్యులకు,

విజయవాడ నగరపాలక సంస్థ,

విజయవాడ.

**తేది: 04-05-2018**

ఆర్యా/ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

<> <> <>

ది.04-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,

,, : అందరు అధికారులకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.04-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన**

**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/84 | ధృవీకరించడమైనది. |
| 2/85 | ఆమోదించడమైనది. |
| 3/86 | ఆమోదించుచూ, సదరు సిబ్బందికి అగు ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి మంజూరగునట్లు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 4/87 | ఆమోదించడమైనది. |
| 5/88 | ఆమోదించడమైనది. |
| 6/89 | రికార్డు చేయడమైనది;<br>12వ ఆర్థిక సంఘం నిధులు-డంపింగ్ యార్డు స్థలము కొరకు మంజూరైన రూ.9.00 కోట్లలో రూ.7.00 కోట్లు నిల్వ ఉన్నట్లు చూపించుచున్నారు. ఖర్చు చేసిన రూ.2.00 కోట్ల యొక్క వివరములు తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| **<u>అదనపు అంశము</u>** | |
| 7/90 | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధరు,
స్థాయీ సంఘ చైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 6/89వ అంశమునకు అనుబంధము:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 23-04-2018 నుండి ది.29-4-2018 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.23-04-2018 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.29-04-2018 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 17,60,09,374 | 4,14,45,255 | 21,74,54,629 | 0 | 21,74,54,629 |
| b) పి.యఫ్ అక్కౌంటు (PF Account) | 10,59,05,373 | | 10,59,05,373 | | 10,59,05,373 |
| 2) 13వ ఆర్థిక సంఘము (13th Finance) | 3,03,80,683 | | 3,03,80,683 | | 3,03,80,683 |
| 3) 14వ ఆర్థిక సంఘము (14th Finance) | 109,98,16,081 | | 109,98,16,081 | | 109,98,16,081 |
| **4) ఇతర ఫండ్సు** | | | | | |
| 1) జక్కంపూడి లే అవుట్ (Jakkampudi layout) | 90,021 | | 90,021 | | 90,021 |
| 2) జె.యన్.యన్.యు.ఆర్.యం. (JNNURM) | 44,47,825 | 1,28,175 | 45,76,000 | | 45,76,000 |
| 3) యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P Grants) | 5,00,925 | | 5,00,925 | | 5,00,925 |
| 4) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ (SJSRY) | 2,97,09,313 | 4,44,687 | 3,01,54,000 | | 3,01,54,000 |
| 5) రే (RAY) | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| 6) ఎ సి డి పి/ఎస్.డి.ఎఫ్ (ACDP / SDF) | 54,97,407 | | 54,97,407 | | 54,97,407 |
| 7) రోడ్డు గ్రాంట్ (Road Grant) | 1,04,89,091 | | 1,04,89,091 | | 1,04,89,091 |
| 8) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 3,58,23,498 | | 3,58,23,498 | | 3,58,23,498 |
| 9) లబ్ధిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) (JNNURM) | 78,13,937 | | 78,13,937 | | 78,13,937 |
| 10) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 49,29,812 | | 49,29,812 | | 49,29,812 |
| 11) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 8,11,399 | | 8,11,399 | | 8,11,399 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది.23-04-2018 నుండి ది.29-4-2018వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.23-04-2018 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.29-04-2018 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| 12) సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 13) ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| 14) ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 5,36,49,087 | | 5,36,49,087 | | 5,36,49,087 |
| 15) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ (CRDA Funds) | 57,76,090 | | 57,76,090 | | 57,76,090 |
| 16) కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణములోనష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 17) కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 13,38,53,416 | | 13,38,53,416 | | 13,38,53,416 |
| 18) యం.పి.కేశినేని నాని ఫండ్స్ (MP Grant K.Nani) | 24,06,923 | 53,78,077 | 77,85,000 | | 77,85,000 |
| 19) హడ్కో సి.యస్.ఆర్. ఫండ్ (HUDCO CSR ) | 23,39,440 | | 23,39,440 | | 23,39,440 |
| 20) బి.పి.యస్.అక్కౌంట్ (BP Account) | 44,83,12,245 | | 44,83,12,245 | | 44,83,12,245 |
| 21) యన్.యు.హెచ్.యం. (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22) స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra) | 30,92,382 | 63,35,618 | 94,28,000 | | 94,28,000 |
| 23) కృష్ణా పుష్కరం- 2016 నిధులు(Krishna Pushkarams) | 3,710 | | 3,710 | | 3,710 |
| 24) మహిళా పార్లమెంట్ సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25) 12వ ఆర్థిక సంఘం నిధులు - డంపింగ్ యార్డు స్థలము కొరకు | 7,00,00,000 | | 7,00,00,000 | | 7,00,00,000 |
| 26) షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 37,66,705 | | 37,66,705 | | 37,66,705 |
| 27) వీధి దీపాల తరలింపు నిమిత్తము మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |

| దీ.23-04-2018 నుండి దీ.29-04-2018 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం రూ. |
| పన్నులు | 2,70,76,261 |
| ఇతర పన్నులు | 1,43,68,994 |
| మొత్తం రూ. | **4,14,45,255** |
| **ఖర్చులు** | |
| | |
| దీ.23-04-2018 నుండి దీ.29-04-2018 వరకు ఖర్చులు ఏమియునూ లేవు | |

సం./- ఇ.అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.